అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి

అర్జీలు స్వీకరిస్తున్న ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే

మాట్లాడుతున్న మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్

దరఖాస్తులు స్వీకరిస్తున్న కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్లా

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, సెప్టెంబర్ 30 : ప్రజావాణి కార్యక్రమంలో అందిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని కుమ్రం భీం ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే అధికారులకు సూచించారు. కలెక్టరేట్‌లో సోమవారం అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, దాసరి వేణు, ఆసిఫాబాద్ ఆర్డీవో లోకేశ్వర్ రావుతో కలిసి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజావాణి కార్యక్రమంలో అందిన ప్రతి దరఖాస్తునూ క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత అధికారుల సమన్వయంతో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మంచిర్యాలలో..

నస్పూర్, సెప్టెంబర్ 30 : మంచిర్యాల కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ మోతీలాల్, ఆర్డీవో హరికృష్ణతో కలిసి కలెక్టర్ కుమార్ దీపక్ అర్జీలు స్వీకరించారు. ప్రజావాణిలో అందిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.

కాగజ్‌నగర్‌లో..

కాగజ్‌నగర్, సెప్టెంబర్ 30 : కాగజ్‌నగర్ పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్లా ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. వివిధ సమస్యలపై 77 మంది దరఖాస్తు చేసుకోగా, ఆయా మండలాల అధికారులను ఆప్రమత్తం చేసి, క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని సూచించారు. కౌటాల మండలానికి చెందిన వృద్ధురాలు తన కొడుకులు భూములు పట్టా చేసుకొని, పట్టించుకోవడం లేదని సబ్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లింది. వారికి సిటిజన్ చట్టం ప్రకారం నోటీసులు పంపించాలని సిబ్బందిని ఆదేశించారు.

కోటపల్లి, సెప్టెంబర్ 30 : కోటపల్లి ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణికి మండల ఇన్‌చార్జి ఎంపీడీవో ముల్కల్ల సత్యనారాయణ రెడ్డి మాత్రమే హాజరయ్యారు. అన్ని శాఖల అధికారులు హాజరు కావాల్సి ఉండగా, పట్టించుకోవడం మానేశారు. ప్రజావాణిపై అధికారుల చిన్నచూపు కారణంగా ప్రజలూ రావడం మానేశారు. ఒక రిద్దరు అధికారులు హాజరైనా ప్రజావాణి అటెండెన్స్‌లో సంతకం పెట్టి వెళ్లిపోయారు.

కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్

బాధిత కుటుంబానికి చెక్కు అందజేస్తున్న రాజారమేశ్

మందమర్రి, సెప్టెంబర్ 30 : కార్యకర్తలకు బీఆర్ఎస్ అండగా ఉంటూ కంటికి రెప్పలా కాపాడుకుంటుందని ఆ పార్టీ చెన్నూర్ నియోజకవర్గ నాయకుడు డాక్టర్ రాజారమేశ్ అన్నారు. క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డుకు చెందిన బీఆర్ఎస్ కార్యకర్త కూర్మ కుమార్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. కాగా, రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన పార్టీ బీమా రూ.2 లక్షలు మంజూరవగా, సోమవారం బాధిత కుటుంబ సభ్యులకు చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీ కార్యకర్తల కుటుంబాలకు అండగా నిలవాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కార్యకర్తలందరికీ బీమా సౌకర్యం కల్పించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 9వ వార్డు కౌన్సిలర్ పారిపెల్లి తిరుపతి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బడికెల సంపత్ కుమార్, వంశీకృష్ణారావు, రవి తదితరులు పాల్గొన్నారు.

ఐసీటీసీ పరీక్షా కేంద్రాన్ని ప్రారంభించాలి

సూపరింటెండెంట్‌కు వినతిపత్రం అందిస్తున్న నాయకులు

చెన్నూర్ రూరల్, సెప్టెంబర్ 30 : చెన్నూర్ పట్టణంలోని 50 పడకల ప్రభుత్వ దావఖానలో ఐసీటీసీ ఎయిడ్స్ పరీక్షా కేంద్రాన్ని తిరిగి ప్రారంభించాలని బీఆర్ఎస్ చెన్నూర్ నాయకులు కోరారు. ఈ మేరకు ప్రభుత్వ దవాఖాన సూపరింటెండెంట్ సత్యనారాయణకు సోమవారం వినతి పత్రం అందించారు. దవాఖానలో 2007 ఐసీటీసీ ఎయిడ్స్ పరీక్షాకేంద్రాన్ని ప్రారంభించాలన్నారు. గతేడాది నుంచి హేతుబద్ధీకరణ పేరుతో నియోజకవర్గంలోని చెన్నూర్, మందమర్రిలో ఉన్న రెండు సీటీసీ కేంద్రాలను తొలగించారని పేర్కొన్నారు. దీని వల్ల గర్భిణులు, హెచ్ఐవీ అనుమానితులు 40కిలో మీటర్ల దూరంలోని మంచిర్యాల గానీ, గోదావరిఖనిలోని ప్రభుత్వ దవాఖానలకు వెళ్లాల్సి వస్తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు రేవల్లి మహేశ్, అనిల్, నాయకులు ఆశీష్ కుమార్, ప్రశాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ముందస్తు బతుకమ్మ వేడుకలు

కోటపల్లి : కేజీబీవీలో బతుకమ్మ వేడుకల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు

కోటపల్లి, సెప్టెంబర్ 30 : కోటపల్లి కేజీబీవీలో సోమవారం బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రత్యేకాధికారి హరిత ఆధ్వర్యంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు బతుకమ్మలను పేర్చి, ఆటపాటలతో బతుకమ్మను కొలిచారు. బతుకమ్మ పండుగ విశిష్టతను స్పెషల్ ఆఫీసర్ హరిత విద్యార్థులకు వివరించారు. డిప్యూటీ రేంజర్ లావణ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కాగజ్‌నగర్, సెప్టెంబర్ 30 : కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీదేవి, వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మీనరసింహం, అకాడామిక్ కోఆర్డినేటర్ జనార్దన్, అధ్యాపకులు శారద, రాజేశ్వర్, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

దండేపల్లి, సెప్టెంబర్ 30 : దండేపల్లి కేజీబీవీలో ముందస్తు బతుకమ్మ సంబురాలు నిర్వహించారు. విద్యార్థులు రంగురంగుల బతుకమ్మలు పేర్చి, ఆడిపాడారు. విద్యాలయ ప్రత్యేకాధికారి మంజుల, ఉపాధ్యాయులు విద్యార్థులున్నారు.

చదువు, సమాజంపై అవగాహన కల్పించాలి

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, సెప్టెంబర్ 30 : పిల్లలకు చదువుతోపాటు, సమాజంలోని అంశాలపై అవగాహన కల్పించాలని జిల్లా మహిళా సాధికారత కేంద్రం సమన్వయకర్త శారద పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో సోమవారం జిల్లా మహిళ, శిశు సంక్షేమ శాఖ, జిల్లా మహిళా సాధికారత కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల ఇన్‌చార్జి కవిత, సీఏ మమత, రాణి, రవళి, సాగర్, సత్యశీల తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, సెప్టెంబర్ 30 : విద్యార్థి చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని ఏసీఎంవో ఉద్దవ్ సూచించారు. పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని గిరిజన ఆదర్శ బాలికల క్రీడా పాఠశాలలో సోమవారం జోనల్‌స్థాయి క్రీడా పోటీలు నిర్వహించారు. విద్యార్థులు అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని ముందుకు సాగాలన్నారు. పాఠశాల క్రీడా సమాఖ్య ప్రధాన కార్యదర్శి సాంబశివరావు మాట్లాడుతూ.. అండర్ 17 జోనల్‌స్థాయి పోటీలకు మంచిర్యాల, ఆసిఫాబాద్, ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాల నుంచి 84 మంది చొప్పున బాలబాలికలు హాజరయ్యారని తెలిపారు. 16 మంది చొప్పున ఎంపిక చేసి, రాష్ట్ర స్థాయికి పంపుతున్నట్లు వివరించారు. 3 నుంచి 5వ తేదీ వరకు నారాయణపేట జిల్లాలో జరిగే పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. హెచ్ఎం జంగు, జిల్లా గిరిజన క్రీడల అధికారి మీనారెడ్డి, కోచ్ అరవింద్, రాకేశ్, పీడీ, పీఈటీ విద్యాసాగర్, రవి, సాయి, రజిత, విశాల, దీపిక, రాజేశ్వరి పాల్గొన్నారు.

ఎఫ్‌పీసీ సర్వసభ్య సమావేశం

హాజీపూర్, సెప్టెంబర్ 30 : మండలంలోని ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ (ఎఫ్‌పీసీ) ఆర్గనైజేషన్ సర్వసభ్య సమావేశాన్ని సోమవారం మండల కేంద్రంలో నిర్వహించారు. సంస్థ ద్వారా వానకాలం సీజన్‌లో సన్న రకం ధాన్యం రైతుల వద్ద కొనుగోలు చేసి, నాణ్యమైన బియ్యం వినియోగదారులకు అందించాలని, నాబార్డు ద్వారా రుణ సాయం తీసుకొని రైతులకు నాణ్యమైన ఎరువులు, పురుగుల మందులను అందించేలా తీర్మానాలు చేశారు. భవిష్యత్‌లో హాజీపూర్ మండలంలోని ఎఫ్‌పీసీ కేంద్రాన్ని రాష్ట్రంలో ఆదర్శవంతమైన సొసైటీగా తీర్చిదిద్దాలని రైతులు పలు సూచనలు, సలహాలను చేశారు. సలహాదారులు గోనె శ్యామ్ సుందర్ రావు, సహకార బ్యాంక్ మేనేజర్ తిరుపతి, డైరెక్టర్స్ శ్రీనివాస్ రావు, బొడ్డు శంకర్, చుంచు చిన్నయ్య, బొలిశెట్టి తిరుపతి, పనాస ధర్మయ్య, బొడ్డు శ్రీనివాస్, రైతులు పాల్గొన్నారు.

లక్కీ డ్రా ద్వారా స్టాళ్ల ఎంపిక

బెల్లంపల్లి, సెప్టెంబర్ 30 : బెల్లంపల్లి పట్టణంలోని ఇంటిగ్రేటేడ్ మార్కెట్ భవనంలో నంబర్ ప్రాతిపదికన లక్కీ డ్రా ద్వారా స్టాళ్లను ఎంపిక చేశారు. మున్సిపల్ కార్యాలయంలో సోమవారం చైర్‌పర్సన్ జక్కుల శ్వేత, కమిషనర్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో 78 మందికి స్టాళ్లను కేటాయించారు. 108 మంది లబ్దిదారుల్లో రూ.10 వేలు డిపాజిట్ చేసిన 78 మందికి మాత్రమే లక్కీ డ్రా తీసినట్లు, వివరాలు నోటిస్ బోర్డులో అంటించినట్లు పేర్కొన్నారు.

గుట్టుగా కౌన్సిల్ సమావేశం

కాగజ్‌నగర్, సెప్టెంబర్ 30 : కాగజ్‌నగర్ మున్సిపాలిటీలో గుట్టుగా కౌన్సిల్ సమావేశం నిర్వహిస్తున్నారు. పట్టణ అభివృద్ధికి చేపడుతున్న అభివృద్ధి పనులు, ప్రజా సమస్యలు పరిష్కరించేలా తీసుకుంటున్న చర్యలు ప్రజలకు తెలియాల్సి ఉన్నప్పటికీమీడియాను ఆహ్వానించకుండా గుట్టుగా నిర్వహిస్తున్న కౌన్సిల్ సమావేశంపై పలు ఆరోపణలు వస్తున్నాయి. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో టీపీవో పాలకవర్గం మధ్య గొడవ జరిగినట్లు తెలుస్తున్నది. పాలకవర్గానికి టీపీవో పూర్తిస్థాయిలో సహకరించకపోవడంతోనే గొడవ జరిగినట్లు సమాచారం. టీపీవో సైతం పట్టణ ప్రజలకు అందుబాటులో ఉండడం లేదని, సకాలంలో పనులు జరుగడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.

ఓటు హక్కు నమోదు చేసుకోవాలి

నస్పూర్, సెప్టెంబర్ 30 : పట్టభద్రులు, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల కోసం అర్హత గల వారు ఓటు హక్కు నమోదు చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. నవంబర్ 6 చివరి తేదీ అని తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

సీసీసీ నస్పూర్, సెప్టెంబర్ 30 : సీసీసీ నస్పూర్‌లో ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో బట్టల వ్యాపారి వంగ శ్రీనివాస్(38) అక్కడికక్కడే మృతిచెందాడని సీసీసీ నస్పూర్ ఎస్ఐ సుగుణాకర్ తెలిపారు. శ్రీరాంపూర్ కాలనీలోని ఎస్‌బీఐ బ్యాంక్ సమీపంలో శ్రీనివాస్ బట్టల షాపు నడిపిస్తున్నాడు. పని నిమిత్తం ఆదివారం మంచిర్యాల వెళ్లాడు. రాత్రి స్నేహితుడు రాకేశ్‌తో బైక్ వస్తుండగా, నస్పూర్ సుమంగళి ఫంక్షన్ హాలు వద్ద బైక్ అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టింది. శ్రీనివాస్ తలకు బలమైన గాయమై అక్కడికక్కడే మృతిచెందాడు. రాకేశ్ తీవ్రంగా గాయపడ్డాడు. మంచిర్యాలలోని దవాఖానకు తరలించారు. శ్రీనివాస్‌కు భార్య అమృత, కొడుకు ఉన్నారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

వేతనాల కోసం గెస్ట్‌లెక్చరర్ల నిరసన

లక్షెట్టిపేట, సెప్టెంబర్ 30 : వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ పట్టణంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకులం ఎదుట గెస్ట్ లెక్చరర్లు సోమవారం నిరసన చేపట్టారు. నాలుగు నెలలుగా వేతనాలు లేక ఇబ్బంది పడుతున్నామని, వెంటనే విడుదల చేయాలన్నారు. అనంతరం ప్రిన్సిపాల్ రమాకళ్యాణికి వినతిపత్రం అందజేశారు. అలాగే సెక్రటరీ అయిన అలుగు వర్షిని తమకు ఉద్యోగ భద్రత కల్పించాలిన వినతిపత్రంలో పేర్కొన్నారు. గెస్ట్ లెక్చరర్లు, ఓకేషనల్ ఉపాన్యాసకులు పాల్గొన్నారు.

పోటాపోటీగా సాగుతున్న క్రీడలు

హాజీపూర్, సెప్టెంబర్ 30 : మండలంలోని గుడిపేటలో గల 13వ ప్రత్యేక తెలంగాణ పోలీస్ బెటాలియన్‌లో శిక్షణ పొందుతున్న పోలీసులకు నిర్వహిస్తున్న క్రీడలు పోటాపోటీగా జరుగుతున్నాయి. రెండో రోజు సోమవారం జావెలిన్ త్రో, డిస్క్ స్త్రో, 100 మీటర్లు, లాంగ్ జంప్, హై జంప్, వాలీబాల్, క్రికెట్ పోటీలు నిర్వహించారు. అంతకముందు బెటాలియన్ కమాండెంట్ వెంకట్రాములు క్రీడాకారులను పరిచయం చేసుకొని, టాస్ వేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ నాగేశ్వర్ రావ్, బెటాలియన్ కానిస్టేబుళ్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మంచినీటి సహాయకులకు శిక్షణ

దహెగాం, సెప్టెంబర్ 30 : మంచినీటి సహాయకుల శిక్షణ రెండోరోజు కార్యక్రమంలో మిషన్‌భగీరథ ఎస్ఈ రవీందర్ పాల్గొని, పలు విషయాలపై అవగాహన కల్పించారు. శిక్షణలో నేర్చుకున్న ప్రతీ అంశాన్ని పాటించాలని సూచించారు. ఎంపీడీవో రాజేందర్, ఏఈ ఆనోస్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా తరలిస్తున్న పశువుల పట్టివేత

చింతలమానేపల్లి, సెప్టెంబర్ 30 : బాబాసాగర్ గ్రామంలో సోమవారం ఆవులను అక్రమంగా తరలిస్తున్న బొలెరో వాహనాన్ని పటుటకున్నట్లు ఎస్ఐ ఇస్లావత్ నరేశ్ తెలిపారు. బాబాసాగర్ నుంచి అనుమతులు లేకుండా 7 ఆవులను తరలిస్తుండగా పట్టుకున్నామని, వాహనాన్ని సీజ్ చేసినట్లు పేర్కొన్నారు. మాలిక్‌పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

వాంకిడి, సెప్టెంబర్ 30 : గోరఖ్‌పూర్ నుంచి కరీంనగర్‌కు కంటైనర్‌లో అక్రమంగా తరలిస్తున్న పశువులను పట్టుకున్నట్లు వాంకిడి ఎస్ఐ ప్రశాంత్ తెలిపారు. సమాచారం మేరకు వాంకిడి టోల్ ప్లాజా వద్ద తనిఖీ చేయగా 9 ఆవులు, 2 బర్రెలు, 2 దూడలు పట్టుబడినట్లు పేర్కొన్నారు. తరలిస్తున్న వ్యక్తులను విచారించగా, మధ్యప్రదేశ్‌లోని చిందా్వడ జిల్లాకు చెందిన రాథోడ్ జగన్నాథ్‌కు సంబంధించిన పశువులను తరలిస్తున్నట్లు చెప్పారు. రాథోడ్ జగన్నాథ్, సురేందర్‌పై కేసు నమోదు చేసి, కంటైనర్‌ను సీజ్ చేసినట్లు తెలిపారు. పశువులను కాగజ్‌నగర్‌లోని గోశాలకుతరలించినట్లు పేర్కొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

లక్షెట్టిపేట, సెప్టెంబర్ 30 : పట్టణంలోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల విద్యార్థినులు రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ రమాకళ్యాణి తెలిపారు. పాఠశాల మైదానంలో సోమవారం నిర్వహించిన జోనల్ స్థాయి రెజ్లింగ్ పోటీల్లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుంచి 40 మంది క్రీడాకారులు పాల్గొనగా, అండర్-14 విభాగంలో యశస్వి, అండర్-17లో అనుశ్రీ, హారిక, పావని ప్రతిభ చూపినట్లు పేర్కొన్నారు. వారిని ప్రిన్సిపాల్‌తో పాటు, వైస్ ప్రిన్సిపాల్ మహేశ్వరరావు, పీడీ, పీఈటీలు అభినందించారు.

రక్తహీనతపై జాగ్రత్తలు పాటించాలి

వాంకిడి, సెప్టెంబర్ 30 : బాలికలు రక్తహీనతపై జాగ్రత్తలు పాటించాలని ఆర్బీఎస్కె డాక్టర్లు సూచించారు. గిరిపోషణ మిత్ర, అనీమియా పరీక్షల నిర్వహణ కార్యక్రమంలో భాగంగా మండలంలోని గిరిజన ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలలో సోమవారం 60 మంది విద్యార్థుల రక్త నమూనాలను సేకరించి ల్యాబ్‌కు పంపించినట్లు డాక్టర్ సంగీత తెలిపారు. కార్యక్రమంలో హెచ్ఈవో రవిదాస్, ప్రమోద్, రుక్మిణి, శాంతబాయి, రాజన్న, భగవాన్‌దాస్ తదితరులు ఉన్నారు.

పొట్టి శ్రీరాములు పేరు మార్చడం సరికాదు

రెబ్బెన, సెప్టెంబర్ 30 : తెలంగాణ విశ్వవిద్యాలయానికి ఉన్న పొట్టి శ్రీరాములు పేరు మార్చి, సురవరం ప్రతాపరెడ్డి పేరు పెట్టాలని సీఎం, మంత్రివర్గం నిర్ణయించడం ఆర్యవైశ్య సమాజాన్ని అగౌరవపర్చడమేనని ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు గుల్బం చక్రపాణి, జిల్లా ప్రధాన కార్యదర్శి కొలిపాక కిరణ్‌కుమార్, కోశాధికారి మైలారపు సుగుణాకర్ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలో సోమవారం కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే, ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మికి వినతిపత్రాలు అందించారు. ఏఎంసీ మాజీ చైర్మన్ గంధం శ్రీనివాస్, ఆసిఫాబాద్ పట్టణాధ్యక్షుడు తాటిపెల్లి అశోక్, జైనూర్ మండలాధ్యక్షుడు తాటికొండ అశోక్, తనుకు మురళీధర్ తదితరులున్నారు.

ప్రభుత్వ ఉద్యోగి సేవలు మరువలేనివి

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, సెప్టెంబర్ 30 : ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తూ ప్రజలకు చేరవేయడంలో ప్రభుత్వ ఉద్యోగి సేవలు మరువలేనివని డీపీవో భిక్షపతి గౌడ్ అన్నారు. జిల్లా పంచాయతీ కార్యాలయంలో కార్యాలయ సబార్డినేట్‌గా పనిచేస్తున్న ఎం పురుషోత్తం విరమణ పొందగా, సోమవారం కలెక్టరేట్‌లో వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజనల్ పంచాయతీ అధికారి ఉమర్ హుస్సేన్‌తో కలిసి పురుషోత్తం దంపతులను శాలువాతో సత్కరించారు.

నిందితుడిని కఠినంగా శిక్షించాలి

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, సెప్టెంబర్ 30 : మండలంలోని మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు అవిడపు ప్రణయ్ కుమార్, పద్మశాలీ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఇరుకుల్ల ఆంజనేయులు, గడదాసు మల్లయ్య కోరారు. ఈ మేరకు కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే, ఎస్పీ డీవీ శ్రీనివాస్ రావుకు సోమవారం వేర్వేరుగా వినతి పత్రాలు అందజేశారు. నాయకులు బొట్టుపల్లి సాయి కృష్ణ, అనుమాండ్ల శ్రీకాంత్, గాజర్ల శైలేందర్, పద్మశాలీ సంఘ నాయకులు కోమటిపెల్లి లింగయ్య, అనుమాండ్ల శ్రీకాంత్, గాజర్ల శైలేందర్, తేలివార్ మోహన్, జంజిరాల శ్రీనివాస్, కోమటిపెల్లి యేసయ్య, పొన్న తిరుపతి, గుజ్జ మోహన్, పసుపునూరి రవి, పొన్న చిరంజీవి, జంజిరాల హరీశ్, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

టీచర్‌కు ఆత్మీయ వీడ్కోలు

టీచర్‌ను ఎడ్లబండిలో తీసుకువస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

చెన్నూర్ రూరల్, సెప్టెంబర్ 30 : కొమ్మెర పాఠశాల ఉపాధ్యాయురాలు గోసంగారి విజయలక్ష్మి విరమణ పొందగా, విద్యార్థులు, ఉపాధ్యాయులు వినూత్నంగా వీడ్కోలు పలికారు. ఎడ్లబండిపై ఎక్కించుకొని నెట్టుకుంటూ వేదిక వద్దకు తీసుకొచ్చి, అభిమానాన్ని చాటుకున్నారు. విద్యాభివృద్ధికి విజయలక్ష్మి చేసిన సేవలను ఎంఈవో రాధాకృష్ణమూర్తి కొనియాడారు. హెచ్ఎం విజయలక్ష్మి, ప్రమీల, మహవాది దత్తకుమార్, ఎంవీఎన్ గోపాల్, ప్రకాశ్‌రెడ్డి, భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, సెప్టెంబర్ 30 : టాస్క్ ద్వారా మంగళవారం నిర్వహించే జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని టాస్క్ రీజినల్ సెంటర్ మేనేజర్ సాయికుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంలోని టాస్క్‌రీజినల్ సెంటర్ కార్యాలయం(పాత కలెక్టర్ భవనం)లో జాబ్‌మేళా ఉంటుందని పేర్కొన్నారు.

పారిశుధ్య పనుల పరిశీలన

హాజీపూర్, సెప్టెంబర్ 30 : స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో నిర్వహిస్తున్న పారిశుధ్య పనులను సోమవారం డీఎల్పీవో ధర్మారాణి పరిశీలించారు. అలాగే జీపీ కార్యాలయంలోని రికార్డులను పరిశీలించారు. పారిశుధ్య పనుల్లో నిర్లక్ష్యం వహించకుండా ఉండాలని, జీపీ కార్యాలయ రికార్డులను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని కార్యదర్శికి సూచించారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి నాగరాజు, కారోబార్ ప్రభాకర్ ఉన్నారు.

వాంకిడి, సెప్టెంబర్ 30 : మండలంలోని గోయగాం, సోనాపూర్ గ్రామాల్లో పంచాయతీ సిబ్బంది సహకారంతో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఆరోగ్య విస్తీర్ణాధికారి రవిదాస్, కార్యదర్శి విద్యశ్రీ, ఏఎన్ఎం సునంద, హెల్త్ అసిస్టెంట్ భగవన్ దాస్, ఆశ కార్యకర్తలు మనుకుబాయి, సరోజ తదితరులు పాల్గొన్నారు.

గంజాయి పెంచుతున్న వ్యక్తి అరెస్ట్

తాండూర్, సెప్టెంబర్ 30 : తాండూర్ పోలీస్‌స్టేషన్ పరిధి కిష్టంపేటలో గంజాయి మొక్కలు పెంచుతున్న కామెర దుర్గయ్యపై కేసు నమోదు చేసి, అరెస్టు చేసినట్లు తాండూర్ ఎస్ఐ డీ కిరణ్ కుమార్ తెలిపారు. దుర్గయ్య తన ఇంటి సమీపంలోని పెరట్లో గంజాయి మొక్కలు పెంచుతున్నాడన్న సమాచారం మేరకు తనిఖీ చేసినట్లు పేర్కొన్నారు. ఎనిమిది గంజాయి మొక్కలు లభ్యమయ్యాయ చెప్పారు.

పీహెచ్‌సీలో పండ్లు పంపిణీ

రెబ్బెన, సెప్టెంబర్ 30 : రెబ్బెన ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం పండ్లు, బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ చేసినట్లు బీఆర్ఎస్ మహిళా సీనియర్ నాయకురాలు మన్యం పద్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొమ్మినేని శ్రీధర్, ఎర్గటి సుధాకర్, దుర్గం రాజేశ్, అరికిల్ల స్వామి తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ డీఈ బాధ్యతలు

బెల్లంపల్లి, సెప్టెంబర్ 30 : మున్సిపల్ డీఈగా బండారి సాయికిరణ్ సోమవారం మున్సిపల్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. చైర్‌పర్సన్ జక్కుల శ్వేత, కమిషనర్ శ్రీనివాసరావు ఆయనకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

దరఖాస్తు చేసుకోవాలి

నస్పూర్/ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, సెప్టెంబర్ 30 : 2024-25కు గాను షెడ్యూల్డ్ కులాల విద్యార్థులు ఉపకార వేతనాల కోసం దరఖాస్తు చేసుకోవాలని మంచిర్యాల, కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాల షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు పోటు రవీందర్‌రెడ్డి, సజీవన్ సోమవారం వేర్వేరు ప్రకటనల్లో తెలిపారు. దరఖాస్తుల తదుపరి ప్రక్రియ అనంతరం కళాశాల ప్రిన్సిపాళ్లకు సమర్పించాలని సూచించారు. వివరాలకు కలెక్టరేట్‌లోని ఎఫ్-3లో గల జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి ఆఫీస్‌లో సంప్రదించాలని తెలిపారు.

శేష జీవితాన్ని ప్రశాంతంగా గడుపాలి

ఆసిఫాబాద్ టౌన్, సెప్టెంబర్ 30 : విరమణ అనంతరం శేష జీవితాన్ని ప్రశాంతంగా గడుపాలని ఆదిలాబాద్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నరసింహ రెడ్డి అన్నారు. ఆసిఫాబాద్ ఎక్సైజ్ సీఐ దీప్ దేశ్‌పాండే విరమణ పొందగా, సోమవారం జిల్లా కేంద్రంలోని ఫంక్షన్ హాల్‌లో ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఎక్సైజ్ సిబ్బంది, కుటుంబ సభ్యులు, వైన్స్ లైసెన్స్‌దారులు తదితరులు పాల్గొన్నారు.

సత్ప్రవర్తనతో ఉండాలి

మందమర్రి, సెప్టెంబర్ 30 : సత్ప్రవర్తన కలిగిన రౌడీషీటర్లను విడుదల చేస్తామని బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్, మందమర్రి సీఐ కే శశిధర్ రెడ్డి తెలిపారు. మందమర్రి సర్కిల్ కార్యాలయంలో సోమవారం సర్కిల్ పరిధిలోని రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ ఇచ్చారు. అల్లర్లు, అలజడులకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. మందమర్రి ఎస్ఐ రాజశేఖర్, సర్